# బడ్జెట్

1. రాబోయే ఆదాయం, చేయబోయే ఖర్చుల గురించి చెప్పే కోశ నివేదిక?

జ. బడ్జెట్

2. బడ్జెట్‌లో రెండు ముఖ్యాంశాలు?

జ. ఆదాయం, వ్యయం

3. ప్రభుత్వ విధానాలకు ప్రతిబింబం?

జ. బడ్జెట్

4. ఆర్థిక సంవత్సరం అంటే?

జ. ఏప్రిల్ 1నుంచి మార్చి 31 వరకు

5. ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన బడ్జెట్‌ను ఎప్పటిలోగా ప్రవేశపెట్టాలి?

జ. ఫిబ్రవరి నెల ఆఖరి వరకు

6. ఆర్థిక సంవత్సరంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఎప్పటిలోగా ఆమోదిస్తారు?

జ. మార్చి 31

7. ఓ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ రాబడి అంచనాలు ప్రభుత్వ వ్యయ అంచనాలను చూపించే వార్షిక నివేదిక?

జ. బడ్జెట్

8. క్యాలెండర్ సంవత్సరం?

జ. జనవరి 1నుంచి డిసెంబర్ 31

9. రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వం తమ బడ్జెట్‌లను ఆమోదం కోసం దేనిలో ప్రవేశపెడుతాయి?

జ. రాష్ట్రాల్లో విధాన సభలో కేంద్రంలో పార్లమెంట్‌లో

10. ప్రతి ప్రభుత్వం ఏటా వేటిని సరిచూడడానికి బడ్జెట్‌ను తయారు చేస్తుంది?

జ. ఆదాయ వ్యయాలు

11. కేంద్ర ప్రభుత్వం తయారుచేసే బడ్జెట్?

జ. కేంద్ర బడ్జెట్

12. రైల్వేలకు తప్ప అన్ని మంత్రిత్వ శాఖలకు బడ్జెట్‌ను తయారుచేసే శాఖ?

జ. ఆర్థిక శాఖ

13. రైల్వే బడ్జెట్‌ను సమర్పించేది?

జ. రైల్వేమంత్రి

14. విధాన సభల్లో రాష్ట్ర బడ్జెట్‌లను సమర్పించేది?

జ. రాష్ట్ర ఆర్థిక మంత్రులు

15. సాధారంగా బడ్జెట్‌ను ఏయే ప్రభుత్వాలు తయారుచేస్తాయి?

జ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

16. పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ సమర్పించేది?

జ. ఆర్థికమంత్రి

17. ప్రభుత్వం బడ్జెట్‌ను ఏ సంవత్సరానికి తయారు చేస్తుంది?

జ. ఆర్థిక సంవత్సరం

18. కేంద్ర బడ్జెట్ ఏ రోజు ప్రవేశపెడ్తారు?

జ. ఫిబ్రవరి నెల చివరి రోజు

19. ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను సమర్పించిన తర్వాత చర్చకు ఎవరు అనుమతిస్తారు?

జ. స్పీకర్

20. ఆదాయం కంటే వ్యయం తక్కువగా ఉంటే?

జ. మిగులు బడ్జెట్

21. ఆదాయం, వ్యయం సమానంగా ఉంటే?

జ. సంతులిత బడ్జెట్

22. ఆదాయము కంటే వ్యయం ఎక్కువగా ఉంటే?

జ. బడ్జెట్ లోటు లేదా లోటు బడ్జెట్

23. లోటు బడ్జెట్‌ను భర్తీ చేయడానికి ఆర్థికమంత్రి తీసుకునే చర్య?

జ. నూతన పన్నులు విధించడం

24. లోటు బడ్జెట్ దేనికి దారితీస్తుంది?

జ. ద్రవ్యోల్బణం

25. ఏ సంవత్సరం మనదేశంలో ద్రవ్యోల్బణ రేటు ఏకాంక సంఖ్యలోనే ఉంది?

జ. 1995 –1996

26. లోటు బడ్జెట్‌లో లోటును భర్తీ చేయడానికి కొత్త పన్నులు విధించటమే కాక దేని ద్వారా కూడా ద్రవ్య సరఫరా పంచవచ్చు?

జ. కరెన్సీ ముద్రణ

27. ప్రభుత్వం బడ్జెట్ లోటు బడ్జెట్ కాకూడదు, మిగులు బడ్జెట్ కాకూడదు అంటే వేటి మధ్య సమతౌల్యం పాటించాలి?

జ. ఆదాయం, వ్యయం

28. మొత్తం ఆదాయాలు ఎన్ని రకాలు?

జ. రెండు

29. రాబడులు ఎన్ని, అవి ఏవి?

జ. రెవెన్యూ రాబడి, మూలధన రాబడి

30. రెవెన్యూ రాబడి ఎన్ని రకాలు?

జ. రెండు

31. రెవెన్యూ రాబడిలో మొదటిది పన్ను ఆదాయం రెండోది?

జ. పన్నేతర ఆదాయం

32. రెవెన్యూ, మూలధన పద్దుల్లో మొత్తం వ్యయం మొత్తం ఆదాయాల భేదమే?

జ. బడ్జెట్ లోటు

33. మొత్తం వ్యయాలు ఎన్ని రకాలు?

జ. రెండు

34. ప్రణాళిక వ్యయం ఎన్ని రకాలు?

జ. రెండు

SAKSHI

35. మొత్తం వ్యయాల్లో మొదటిది ప్రణాళిక వ్యయం రెండోది?

జ. ప్రణాళికేతర వ్యయం

36. సాధారణ పరిపాలనకు అయ్యే ఖర్చు, దేశ రక్షణ, పాఠశాలలు, ఆసుపత్రులు, రోడ్లు, భవనాలపై ఖర్చు, వృద్ధాప్య పించన్ ఏ వ్యయం?

జ. రాబడి వ్యయం

37. నీటి పారుదల ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్యుత్, ప్రాజెక్టులు, జాతీయ రహదారులపై ఖర్చు ఏ వ్యయం?

జ. మూలధన వ్యయం

38. ధనాన్ని ఖర్చు పెట్టడంలో ప్రభుత్వం దేనిని దృష్టిలో పెట్టుకోవాలి?

జ. సాంఘిక ప్రయోజనం

39. ప్రభుత్వ వ్యయం ఆశయం?

జ. సాంఘిక సంక్షేమం

40. బడ్జెట్‌లో గమనించదగిన లోట్లు ఎన్ని రకాలు?

జ. నాలుగు

41. రెవెన్యూ వ్యయం, రెవెన్యూ ఆదాయాల భేదం?

జ. రెవెన్యూ లోటు

42. బడ్జెట్‌లోటు, రుణాలు ఇతర అప్పు మొత్తం?

జ. కోశలోటు

43. కోశలోటు, వడ్డీ చెల్లింపుల భేదం?

జ. ప్రాథమిక లోటు